

**SUDHARANI CHAVA**
**Editor**

## శ్రీరస్తు! శుభమస్తు!! కల్యాణమస్తు!!!

జీవితంలో ముఖ్య వేడుక వివాహం. వివాహ వేడుకలు ఎంతో వైవిధ్యభరితంగా కనబడుతాయి. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా వివాహాలు జరుగుతున్నాయి. అలనాటి సంప్రదాయాల పట్ల ఆసక్తి గల నేటి తరానికి ఆ సంప్రదాయాలను, వాటి విశిష్ఠతను తెలియజెప్పడానికి ఇలాంటి పత్రిక అవసరమని భావించాం. సంప్రదాయంతోపాటు నేటి జీవనవిధానానికి అవసరమైన అనేక విషయాలకు ఈ పత్రికలో చోటు కల్పించి దీనిని పాత కొత్తల మేలు కలయికగా తీర్చిదిద్దాం.

మన తెలుగుపెళ్లికి కూడా విశిష్ఠస్థానం ఉంది. నిజం చెప్పాలంటే మన తెలుగుపెళ్లి కన్నులపండుగగా జరుగుతుంది. మన పెళ్లిలో ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు చూడముచ్చటగా కనిపిస్తూ సంసారంలోని మధురిమలను సూచిస్తూ సాగుతాయి.

వివాహ సమయంలో ఇంటిముందే పెద్ద పందిరివేసి, మామిడి ఆకుల తోరణాలు కట్టి ద్వారాలకు ఇరువైపులా అరటిబోదెలను పూలతో అలంకరించడం ఆనవాయితీ. పల్లె ప్రాంతాలలో ఈ సంప్రదాయాన్ని ఇంకా తు.చ. తప్పక పాటిస్తున్నా, పట్టణాలలో మాత్రం ఇలా చేయడం అందరికీ వీలు కావడం లేదు. ఈ వైవిధ్యం మొత్తాన్ని 'శ్రీరస్తు' మీ ముందు ఆవిష్కరించబోతున్నది. కాని నేడు ఇంట్లో చేయడానికి తగినంత స్థలం లేక కల్యాణమంటపాలలో లేదా ఫంక్షన్ హాల్స్‌లోనో వివాహాలు చేస్తున్నారు. ఆ హాల్స్‌లోనే ఇటువంటి అలంకరణలు చేస్తున్నారు. గతంలో 16రోజులపాటు ఈ వివాహవేడుకలను బంధుమిత్రుల కోలాహలం మధ్య నిర్వహించేవారు. కాని నేటి జీవన విధానానికి అనుకూలంగా ఒక్కరోజుకే పరిమితం చేసుకుంటున్నారు. వివాహం గురించి మాట్లాడుకునేటప్పుడు ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్ గురించి కూడా మాట్లాడి తీరాలి. ఇటు బిల్‌గేట్స్, రిచర్డ్‌గేర్, కమల్ హాసన్, మెగాస్టార్ చిరంజీవి వంటి వారందరూ ఎయిడ్స్‌పై పోరాడమని ఉత్తేజపూరితమైన పిలుపు ఇస్తున్న సందర్భం ఇది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆశ ఉద్యమం ప్రారంభించింది.

మనతోపాటు నాలుగు అడుగులు ముందుకు వేయడానికి మిస్ యూనివర్స్ నటాలీ ఈ మధ్యే మనదేశం నలుమూలలా విస్తృతంగా పర్యటించింది. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న అందరికీ 'శ్రీరస్తు' జేజేలు.

సుధారాణి చావ



Edited, printed, published and owned by **SUDHA RANI CHAVA.**
Printed at KALA JYOTHI Printers Near Prajashakti Ofice RTC X Roads, Hyderabad.
Published at THED MEDIA PVT LTD, Flat No. 104, Sai Kesava Homes, Jaya Prakash Nagar, Yellareddyguda, HYDERABAD-64 A.P. **Editor: SUDHA RANI CHAVA**